మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- డ్రగ్స్, గంజాయి రహిత జిల్లాగా జగిత్యాల
- ఎస్పీ అశోక్‌కుమార్

విద్యార్థికి బహుమతి ప్రదానం చేస్తున్న ఎస్పీ అశోక్‌కుమార్

మెట్‌పల్లి, జూలై 20: విద్యార్థులు మాదక ద్రవ్యాలకు, వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్పీ అశోక్‌కుమార్ సూచించారు. ‘మిషన్ పరివర్తన’ కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని నరేంద్ర జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే పరిణామాలు, నష్టాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. సమాజం నుంచి యువత మంచిని మాత్రమే నేర్చుకోవాలని, చెడు వ్యసనాలు, అలవాట్లకు ఆకర్షితులై జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. యువతపైనే దేశ భవిష్యత్ ఆధారపడి ఉందన్నారు. మత్తు పదార్థాలకు బానిస కాకుండా క్రమశిక్షణతో కష్టపడి చదువుకోవాలని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఏదైనా క్రైం చేసినట్లైతే ఎలాంటి ఉద్యోగం రాదని, నార్కోటిక్ డ్రగ్స్, సైకో ట్రాఫిక్ సబ్‌స్టాన్స్ యాక్ట్ 1985 ప్రకారం శిక్షార్హులవుతారని అన్నారు. డ్రగ్స్‌ను పూర్తిగా నియంత్రించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడంతో పాటు సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నట్లు చెప్పారు. డ్రగ్స్, మత్తుపదార్థాలు, గంజాయికి సంబంధించి సమాచారం తెలిస్తే స్థానిక పోలీసులకు గానీ, డయల్100కు గానీ కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. మత్తు పదార్థాలను సేవించడం ద్వారా కలిగే దుష్పరిణామాల గురించి విద్యార్థులకు వీడియో ద్వారా అవగాహన కల్పించారు. డ్రగ్స్, గంజాయి రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యమని స్పష్టం చేశారు. డ్రగ్స్ నివారణకు సంబంధించి యువత పాత్రపై అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన ఐదుగురు విద్యార్థులకు ఎస్పీ బహుమతులను ప్రదానం చేశారు. డీఎస్పీ ఉమామహేశ్వరరావు, సీఐ నిరంజన్‌రెడ్డి, ఎస్‌ఐలు చిరంజీవి, అనిల్, కిరణ్‌కుమార్, నవీన్‌కుమార్, శ్యామ్‌రాజ్, కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు, ఉపన్యాసకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలి

- నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలి
- ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేయాలి
- అదనపు కలెక్టర్ రఘువరన్

మొక్క నాటి నీళ్లు పోస్తున్న అదనపు కలెక్టర్ రఘువరన్

మెట్‌పల్లి, జూలై 20: మురుగు, వరద నీరు సాఫీగా వెళ్లేందుకు డ్రైనేజీల్లో చెత్తాచెదారం లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అదనపు కలెక్టర్ రఘువరన్ సూచించారు. మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో శనివారం వానకాలంలో చేపట్టాల్సిన చర్యలు, ప్రజా పాలనలో దరఖాస్తుల పరిశీలన, వనమహోత్సవంలో భాగంగా మొక్కల పంపిణీ, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం కార్యాలయం ఎదుట మొక్కలు నాటారు. ప్రజా పాలన కేంద్రాన్ని పరిశీలించారు. 7, 8వ వార్డుల్లోని ప్రధాన డ్రైనేజీలను పరిశీలించి, ఎగువప్రాంతం నుంచి వానలు కురిసినప్పుడు వచ్చే వరద నీరు నేరుగా వెళ్లేందుకు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని, వానలు కురుస్తున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. వనమహోత్సవంలో భాగంగా ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేయాలని, ప్రధాన రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటాలని సూచించారు. ప్రజాపాలన దరఖాస్తుల్లో ఏమైనా తప్పులుంటే సరి చేసి ప్రజలకు లబ్ధి చేకూర్చాలన్నారు. మున్సిపల్ కమిషనర్ మోహన్, డీ నాగేశ్వర్‌రావు, ఏఈ అరుణ్‌కుమార్, శానిటరీ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై దృష్టిసారించాలి

సారంగాపూర్, జూలై 20: గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలని ఎంపీవో రామకృష్ణరాజు కార్యదర్శులను ఆదేశించారు. బీర్‌పూర్ మండలం బీర్‌పూర్, నర్సింహులపల్లి గ్రామాల్లో శనివారం ఆయన పారిశుధ్య పనులను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శులు, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో భారీ వర్షం

జగిత్యాల టౌన్, జూలై 20: జిల్లాలో శనివారం భారీ వర్షపాతం నమోదైంది. అత్యధికంగా సారంగాపూర్ మండలంలో 40.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. మల్లాపూర్‌లో 37.8, రాయికల్‌లో 33.8, ధర్మపురి మండలం బుర్రేశ్‌పల్లిలో 32.8, నేరెళ్లలో 32.8, జైనలో 26.3, బీర్‌పూర్ మండలం కొల్వాయిలో 32.5, కోరుట్లలో 25.5, వెల్గటూర్‌లో 25.3, ఎండపెల్లి మండలం గుల్లకోటలో 24.8, మేడిపల్లిలో 24.3, బుగ్గారం మండలం సిరికొండలో 24.3, మెట్‌పల్లిలో 23.8, జగిత్యాల రూరల్ మండలం పొలాసలో 22.5, మల్లాపూర్ మండలం రాఘవపేటలో 21.5, భీమారం మండలం మన్నెగూడెంలో 20.5, పెగడపల్లిలో 20.3, ఇబ్రహీంపట్నం మండలం గోధూరులో 20.0, ఎండపెల్లి మండలం మారేడుపల్లిలో 19.3, జగిత్యాలలో 19.0, కొడిమ్యాల మండలం తిర్మలాపూర్‌లో 18.0, కొడిమ్యాల మండలం పూడూర్‌లో 18.0, మల్యాలలో 17.3, కథలాపూర్‌లో 17.0, ఎండపెల్లిలో 16.8, మల్యాల మండలం మద్దుట్లలో 16.5, భీమారం మండలం గోవిందారంలో 16.0, గొల్లపల్లిలో 15.8, మెట్‌పల్లి మండలం జగ్గసాగర్‌లో 10.3, కోరుట్ల మండలం ఐలాపూర్‌లో 6.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

కార్యదర్శులతో సమీక్ష

సారంగాపూర్, జూలై 20: వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో లచ్చాలు సూచించారు. బీర్‌పూర్ మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఆయన మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. సమావేశంలో ఎంపీవో రామకృష్ణరాజు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

హైస్కూల్ సమయం మార్చవద్దు

జగిత్యాల రూరల్, జూలై 20: రాష్ట్ర ప్రభుత్వం హైస్కూల్ సమయం మారుస్తూ శనివారం ఉత్తర్వులు ఇవ్వడం సరికాదని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు సునావత్ రాజు, ప్రధాన కార్యదర్శి గోవింద్ పేర్కొన్నారు. ప్రభుత్వం ఆలోచించి పాఠశాల సమయాన్ని పాత విధానంలోనే కొనసాగించాలని కోరారు.

వెల్గటూర్, ఎండపల్లిలో కలెక్టర్ పర్యటన

పాఠశాలలో సమస్యలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ సత్యప్రసాద్

వెల్గటూర్, జూలై 20: వెల్గటూర్, ఎండపల్లి మండలంలో శనివారం కలెక్టర్ బీ సత్యప్రసాద్ పర్యటించారు. ఎండపల్లి మండలంలోని అంబారిపేట పీహెచ్‌సీ, వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లి కస్తూర్బా స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్‌సీలో ఓపీ, ఐపీ సేవలు, ఫార్మసీ సేవలపై ఆరా తీశారు. ప్రసవాల సంఖ్యను తెలుసుకున్నారు. రిజిస్టర్లను తనిఖీ చేశారు. రోగులకు మెరుగైన సేవలందించాలని సూచించారు. కస్తూర్బా స్కూల్‌లో భోజనాన్ని పరిశీలించారు. స్టోర్‌రూంకు వెళ్లారు. ఉపాధ్యాయురాలు బోధిస్తుండగా తరగతి గదిలోకి వెళ్లారు. విద్యార్థులతో కలిసి కూర్చొని పాఠాలు విన్నారు. బోధనావిధానంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు సైన్స్, మ్యాథ్స్ సబ్జెక్టులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో మధుసూదన, డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డా.శ్రీనివాస్, డీఈవో జగన్‌మోహన్‌రెడ్డి, డీపీవో దేవారాజ్, తహసీల్దార్ శేఖర్, ఎంపీడీవో రవీందర్‌రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డా.లవకుమార్, సిబ్బంది రమణ, సరోజన, చంద్రశేఖర్ తదితరులున్నారు.

డ్రగ్స్ ఫ్రీ సొసైటీ నిర్మాణంలో భాగస్వాములవ్వాలి

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి, తదితరులు

జగిత్యాల, జూలై 20: డ్రగ్స్ ఫ్రీ సొసైటీ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై, గంజాయి, మాదకద్రవ్యాల నుంచి యువతను కాపాడుకుందామని ఎమ్మెల్సీ టీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు బోగోజీ ముకేశ్ ఖన్నా ఆధ్వర్యంలో డ్రగ్స్ ఫ్రీ సొసైటీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గంజాయి, డ్రగ్స్, మాదకద్రవ్యాల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నదన్నారు. విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. శ్రద్ధగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డ్రగ్ ఫ్రీ సొసైటీ పేరిట రూపొందించిన పోస్టర్‌ను జీవన్ రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి-దేవేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో అక్షరాభ్యాసం

మెట్‌పల్లి రూరల్: ఆత్మనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారితో అక్షరాభ్యాసం చేయిస్తున్న టీచర్

మెట్‌పల్లి రూరల్/కోరుట్ల/కోరుట్ల రూరల్/మేడిపల్లి/కథలాపూర్, జూలై 20: అమ్మ మాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని జగ్గసాగర్, ఆత్మనగర్, రంగారావుపేట, చౌలమద్ది, కోనరావుపేట, చింతలపేట అంగన్‌వాడీ కేంద్రాల్లో అంగన్‌వాడీ టీచర్లు చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. ఆయా కేంద్రాల్లో కార్యక్రమాలను ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హైమదీబేగం పరిశీలించగా, చింతలపేటలో ఇన్‌చార్జి ఎంపీడీవో రామకృష్ణ పరిశీలించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శారద, పద్మ, పూలమ్మ, నాగమణి, వందన, సుమలత, దీప, కవిత, తల్లులు పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలోని బాలాజీ రోడ్డు కాలనీ-3 అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల తల్లులకు పరిసరాల పరిశుభ్రత, కిచెన్ గార్డెన్‌పై అవగాహన కల్పించారు. చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. ఇక్కడ కౌన్సిలర్ మాడవేణి నరేశ్, సూపర్‌వైజర్ హేమలత, అంగన్‌వాడీ టీచర్ షేక్ ఇమ్రాన్, తదితరులున్నారు. కోరుట్ల మండలం అయిలాపూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమాల్లో కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, చిన్నారుల తల్లులు, పాల్గొన్నారు. మేడిపల్లి మండలం వల్లంపల్లి గ్రామంలో అంగన్‌వాడీ టీచర్ గంగజమున పిల్లలతో ర్యాలీ తీశారు. అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలను చేర్పించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు బాలభారతి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. కథలాపూర్ మండలం సిరికొండలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక, కార్యదర్శి నర్సారెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు సునంద, ప్రతిభ, సోమలత, సువర్ణ, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

OLD AGE HOME
★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం|| చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325766-All

PASSPORT LOST
★MANDADY MAHIPAL REDDY, S/o. RAMAKRUSHNA REDDY, H.No: 1-2/1, Mustipally, Siricilla mandal, Rajanna Siricilla Dist, my Passport F5699028 Lost Travelling from Siricilla to Mustipally any Find place call me. Cell: 9029004440.
NTK-0000

PLOT FOR SALE
★YTDA Final Approved 92 Acres Mega Venture @ Bhuvanagiri Town Open Plots for Sale. Opp: Viver Hotel & Collectorate Building 100, 60, 40, 30 All CC Roads & Beautiful Parks, Avenue Plantation, Bank Loans AVL. 9949997199 / 9440415567 / 9866863131.
NT-327686

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

మెట్‌పల్లి రూరల్, జూలై 20: వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ సమీయొద్దీన్ వైద్య సిబ్బందికి సూచించారు. మెట్‌పల్లి మండలం జగ్గసాగర్ పీహెచ్‌సీని శనివారం ఆయన తనిఖీ చేశారు. ఓపీ రిజిస్టర్ పరిశీలించి, సీజనల్ వ్యాధులతో బాధపడుతున్న వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జగ్గసాగర్‌లో డెంగ్యూ పాజిటివ్ వచ్చిన వ్యక్తి ఇంటిని సందర్శించి, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీనివాస్, మండల వైద్యాధికారి డాక్టర్ అంజిత్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

మల్లాపూర్, జూలై 20: వర్షాకాలంలో గ్రామాల్లో జ్వరాలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి సమీయొద్దీన్ సూచించారు. హుస్సేన్‌నగర్‌లో ఇద్దరికి డెంగ్యూ పాజిటివ్ రావడంతో వారి ఇండ్లతో పాటు పరిసరాలను పరిశీలించారు. మండల వైద్యాధికారి వాహిని, ఎంపీవో జగదీశ్, సీహెచ్‌వో రాంమోహన్, వైద్య సిబ్బంది కృష్ణారావు, రమాదేవి పాల్గొన్నారు.

నర్సన్న సన్నిధిలో మాజీ మంత్రి పూజలు

ధర్మపురి, జూలై 20: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో శనివారం దేవాదాయశాఖ మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబసమేతంగా ఆలయానికి చేరుకున్న మాజీ మంత్రికి ఆలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రధాన ఆలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వదించారు. పూజల అనంతరం ఆశీర్వచన మండపంలో దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్ మాజీ మంత్రికి స్వామివారి శేష వస్త్రం, ప్రసాదం అందజేసి సన్మానించారు.

ధర్మపురి వద్ద పెరిగిన గోదావరి ఉధృతి

ధర్మపురి, జూలై 20: ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో ధర్మపురి గోదావరి నది వరద ఉధృతి శనివారం పెరిగింది. స్నానాలకు వచ్చే భక్తులను లోతు ప్రాంతాలకు వెళ్లకుండా పోలీసులు, రెవెన్యూ, ఆలయ సిబ్బంది అప్రమత్తం చేశారు. కలెక్టర్ సత్యప్రసాద్ ధర్మపురి, రాయపట్నం వద్ద వరద ఉధృతిని పరిశీలించారు. నదిలో స్నానాలకు వచ్చే భక్తులు లోతు ప్రాంతాలకు వెళ్లకుండా కంచె ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. నదీ తీరాన బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. నది వద్ద గజఈతగాళ్లతో పాటు లైవ్‌జాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఇక్కడ తహసీల్దార్ కృష్ణచైతన్య, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ఉన్నారు.

రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలి

పెగడపల్లి, జూలై 20: మండలంలో కొత్తగా పట్టా పాసు పుస్తకం వచ్చిన రైతులు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల క్లస్టర్ ఏఈవోలు మల్లేశం, నవీద్, పవన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 18 నుంచి 59 సంవత్సరాల్లోపు రైతులు అర్హులని, దరఖాస్తు ఫాం, పట్టా, బ్యాంక్ పాసు పుస్తకం, ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను ఆగస్టు 5వ తేదీలోగా తీసుకువచ్చి ఏఈవోలకు అందజేయాలని కోరారు.

అధికారులు సమన్వయంతో పని చేయాలి

గొల్లపల్లి, జూన్ 20: అధికారులు సమన్వయంతో పనిచేసి, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ సూచించారు. గొల్లపల్లి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఆయన అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రజల సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. సమావేశంలో ఎంపీడీవో రాం రెడ్డి, తహసీల్దార్ జమీరొద్దీన్, ఎంపీవో సురేశ్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాపాలన సేవా కేంద్రం ప్రారంభం

జగిత్యాల్, జూలై 20: పట్టణంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని శనివారం కలెక్టర్ సత్యప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇక్కడ అదనపు కలెక్టర్ రాంబాబు, కలెక్టరేట్ ఏవో, డీపీవో, అధికారులు తదితరులున్నారు.

వృద్ధుల పోషణ బాధ్యతను విస్మరిస్తే చర్యలు

జగిత్యాల టౌన్, జూలై 20: వయో వృద్ధులైన తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలదేనని, విస్మరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆర్డీవో కార్యాలయ పరిపాలనాధికారి తఫజుల్ హుస్సేన్ హెచ్చరించారు. ఆర్డీవో మధుసూదన్ ఆదేశాల మేరకు శనివారం వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం కింద దాఖలైన కేసులను విచారణ జరిపి, సాక్ష్యాధారాలను పరిశీలించారు.

జిల్లాకు ఆరెంజ్ అలర్ట్

జగిత్యాల, జూలై 20: భారీ వర్షాలు కురుస్తున్నందున వాతావరణ శాఖ జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించినందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ అశోక్‌కుమార్ సూచించారు. శనివారం టెలీకాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బందిని అప్రమత్తం చేశారు. చెరువులు, కుంటల వద్దకు పిల్లలు, యువత వెళ్లవద్దన్నారు. చెరువులు, వాగుల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లల్లో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలన్నారు. తక్షణ సహాయం కోసం డయల్ 100 సమాచారం ఇవ్వాలని కోరారు.

ముదిరాజ్‌లను బీసీ-ఏలో చేర్చాలి

మెట్‌పల్లి, జూలై 20: ముదిరాజ్ సామాజిక వర్గాన్ని బీసీ-ఏలో చేర్చాలని కోరుతూ శనివారం మెట్‌పల్లి తహసీల్దార్‌కు ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నీలం పెద్దన్న, రాష్ట్ర కార్యదర్శి రాజేశ్వర్, ఉపాధ్యక్షుడు రాంబాబు, అర్జున్, సత్యనారాయణ పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

కథలాపూర్, జూలై 20: గంజాయి, గుడుంబా, డ్రంకెన్ డ్రైవ్ నివారణపై పోలీస్ సిబ్బంది, అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని ఎస్పీ అశోక్‌కుమార్ సూచించారు. కథలాపూర్ పోలీస్ స్టేషన్‌ను శనివారం సాయంత్రం ఆయన తనిఖీ చేశారు. రికార్డులు, స్టేషన్ ఆవరణను పరిశీలించారు. డీఎస్పీ ఉమా మహేశ్వర్‌రావు, సీఐ సురేశ్‌బాబు, ఎస్ఐ నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీకి సత్కారం

మేడిపల్లి, జూలై 20: భీమారంలో శనివారం మాజీ ఎంపీటీసీ పల్లి అర్జున్‌ను మాదిగ సంఘం సభ్యులు శాలువాతో సన్మానించారు. మాదిగ సంఘం సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడికి సత్కారం

రాయికల్, జూలై 20: పట్టణంలోని హనుమాన్ ఆలయంతో పాటు కొత్తపేట, సింగరావుపేట గ్రామాల్లోని ఆలయాలకు రూ. 10 లక్షల చొప్పున టీటీడీ నుంచి నిధుల మంజూరుకు కృషి చేసిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావును రాయికల్ పట్టణ, మండల ప్రజల పక్షాన బీఆర్‌ఎస్ నాయకులు శనివారం జగిత్యాలలోని పార్టీ జిల్లా కార్యాలయంలో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్, పట్టణాధ్యక్షుడు ఎలిగేటి అనిల్ కుమార్, కౌన్సిలర్లు శ్రీధర్ రెడ్డి, మహేశ్ గౌడ్, సాయికుమార్, మహేందర్, సత్యనారాయణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ ఉదయశ్రీ, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మల్లేశ్, మహిళా అధ్యక్షురాలు స్పందన, సాగర్ రావు, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని వినతి

కోరుట్ల, జూలై 20: పట్టణంలోని అయిలాపూర్ రోడ్డులో ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయ భూముల్లో అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని కౌన్సిలర్ పెండెం గణేశ్ శనివారం కమిషనర్ తిరుపతికి వినతి పత్రం అందజేశారు. ఆలయానికి సంబంధించిన భూమిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే నిలుపుదల చేసి, నిర్మాణాలు చేపట్టే వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

రాయికల్, జూలై 20: ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని ఎంపీడీవో చిరంజీవి సూచించారు. రాయికల్ మండలం మైతాపూర్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పనులను శనివారం ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

స్వగ్రామానికి వలసజీవి మృతదేహం

కథలాపూర్, జూలై 20: బొమ్మెన గ్రామానికి చెందిన పంజాల సత్యనారాయణగౌడ్(52) ఓమన్‌లో ఈనెల 2న గుండెపోటుతో మృతిచెందాడు. కాగా, మృతదేహం శనివారం స్వగ్రామానికి చేరింది. దీంతో కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి.

మహిళా సాధికారతపై అవగాహన

జగిత్యాల రూరల్/కొడిమ్యాల, జూలై 20: మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో సరస్వతి సమైక్య సంఘం సభ్యులకు, జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శనివారం మహిళా సాధికారత బృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. బేటీ బచావో-బేటీ పడావో, ఆడపిల్లలకు చదువు ప్రాముఖ్యత, గుడ్ టచ్-బ్యాడ్ టచ్, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో మల్యాలలో సీసీ కృష్ణమోహన్, ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ మధుసూదన్, మహిళా సాధికారత కేంద్రం సభ్యులు అశ్విని, గౌతమి, స్వప్న, హేమశ్రీ, శారద, ప్రధానోపాధ్యాయుడు గంగాధర, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల స్థలాలు కేటాయించాలి

కోరుట్ల, జూలై 20: నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాగయ్య కోరారు. పట్టణంలో శనివారం నిర్వహించిన పూలే అంబేద్కర్‌నగర్ ఇండ్ల స్థలాల పోరాట కమిటీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు బాలకృష్ణ, ప్రజాసంఘాల జిల్లా కన్వీనర్ తిరుపతినాయక్, జిల్లా కమిటీ సభ్యుడు దరి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మల్యాల సురేశ్, ఇండ్ల పోరాట కమిటీ సభ్యులు లింగంపల్లి కొండయ్య, కుంచం శంకర్, కొండయ్య, విజయ్, అరుణపూర్ణ పాల్గొన్నారు.

బోనాల ఉత్సవాలు

కథలాపూర్, జూలై 20: మండల కేంద్రంలోని మాస్టో స్కూల్‌లో శనివారం ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలు నిర్వహించారు. విద్యార్థులు బోనాలను ప్రదర్శించారు. బోనాల ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఆకుల రాజేశ్, హెచ్‌ఎం రంజిత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బెదిరించిన వ్యక్తిపై కేసు

సారంగాపూర్, జూలై 20: రంగపేట గ్రామానికి చెందిన తోపారపు చిన్న నర్సయ్యను భూమి విషయంలో అదే గ్రామానికి చెందిన గణపతి చంపుతానని బెదిరింపులకు గురి చేసినట్లు ఎస్ఐ దత్తాద్రి తెలిపారు. నర్సయ్య ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

పంచాయతీ కార్మికుల భిక్షాటన

వెల్గటూర్, జూలై 20 : ఐదు నెలలుగా వేతనాలందడంలేదని పారిశుధ్య కార్మికులు వినూత్న నిరసన తెలిపారు. వెల్గటూర్‌లో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల శాఖ ఆధ్వర్యంలో దుకాణాల్లో భిక్షాటన చేశారు. కార్యక్రమంలో యూనియన్ మండలాధ్యక్షుడు గాజుల రాజయ్య, మ్యాకల పోచయ్య, మ్యాకల లింగయ్య, వడకాపురం రాజయ్య, గంగయ్య, భూమయ్య, గంగారాం, మల్లయ్య ఉన్నారు.

విద్యార్థుల ప్రతిభ

జగిత్యాల టౌన్, జూలై 20: జిల్లా కేంద్రంలోని గర్ల్స్ హైస్కూల్ విద్యార్థులు నేషనల్ గ్రీన్‌కోర్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా స్థాయిలో జరిగిన వర్క్‌షాప్‌లో ఎల్‌ఈడీ ట్యూబ్ లైట్లను తయారు చేసి ప్రశంసాపత్రాలు పొందారు. కాగా, విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామానుజం, గైడ్ టీచర్ కమలాకర్‌రెడ్డి, ఉపాధ్యాయ సంఘం నాయకుడు బోనగిరి దేవయ్య, ఉపాధ్యాయులు జయమ్మ, రజిత, సారా బేగం, శ్రీలత, కరుణాకర్, శ్రీనివాస్‌రెడ్డి, రాజేందర్, ఉమారాణి, రాధిక, రజాక్, జుబేర్, ఉపాధ్యాయులు అభినందించారు. అలాగే, ఓల్డ్ హైస్కూల్ విద్యార్థులు కూడా ఎల్‌ఈడీ ట్యూబ్‌లైట్లను తయారు చేసి ప్రశంసాపత్రాలు అందుకున్నారు. విద్యార్థులు దీక్షిత్, ఉదయ్, చరణ్‌ను ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు సూర్యప్రకాశ్, గైడ్ టీచర్ మల్లికార్జున్, ఉపాధ్యాయులు ఆనందరావు, పద్మ, విద్యాదేవి, శ్రీనివాస్, హరిత, అరుణ, సురేందర్, సావిత్రి, శ్రీనివాస్, మునీంద్ర అభినందించారు.

గోరింటాకు వేడుకలు

కొడిమ్యాల, జూలై 20: మల్యాల మండలంలోని లాస్య ప్రాథమిక పాఠశాలలో శనివారం గోరింటాకు వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు గోరింటాకు పెట్టుకుని చేతులను ప్రదర్శించారు. పాఠశాల యాజమాన్యం రాజురావు, సుష్మారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సారంగాపూర్, జూలై 20: భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల తహసీల్దార్లు రమేశ్, నరేశ్ సూచించారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, ఇతర శాఖల అధికారులు గ్రామాల్లో పర్యటించి ప్రజలకు పలు సూచనలు చేశారు. ఎంపీడీవో లచ్చాలు, ఎస్ఐలు దత్తాద్రి, కుమార స్వామి, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టు అంజన్నను దర్శించుకున్న అదనపు కలెక్టర్

కొడిమ్యాల, జూలై 20: కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధానంలో అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి కుటుంబసభ్యులతో కలిసి పూజలు చేశారు. ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికి, ప్రధాన ఆలయంలో ఆంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఆలయ ప్రాకార మండపంలో స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసి శేషవస్త్రంతో సత్కరించగా, అర్చకులు ఆశీర్వచనం చేశారు. కార్యక్రమంలో ఆలయ ఉప ప్రధాన అర్చకుడు చిరంజీవస్వామి, అర్చకుడు అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

కోరుట్ల రూరల్, జూలై 20: పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దరిచేరవని ఎంపీవో నీరజ అన్నారు. మండలంలోని జోగన్‌పల్లిలో శనివారం పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కార్యదర్శి హకీం, అంగన్‌వాడీ, పారిశుధ్య, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్డి నిర్మాణ పనులు ప్రారంభం

పెగడపల్లి, జూలై 20: మండలంలోని 8 అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.36 వేల చొప్పున నిధులు మంజూరైనట్లు ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మద్దులపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో శనివారం ఆయన మరుగుదొడ్డి నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మహేశ్వరి, సుభద్ర, తదితరులు పాల్గొన్నారు.

పసుపులో సమగ్ర సస్య రక్షణ చర్యలపై అవగాహన

మెట్‌పల్లి రూరల్, జూలై 20: చౌలమద్ది గ్రామంలో రైతులకు పసుపు పంటలో సమగ్ర సస్యరక్షణ చర్యలపై కరీంనగర్ ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డా. మదన్‌మోహన్‌రెడ్డి, డా. రాజేంద్రప్రసాద్ శనివారం అవగాహన కల్పించారు. ఏఈవో రాజు, పంచాయతీ కార్యదర్శి రవి, రైతులు పాల్గొన్నారు.

పిల్లల విద్యాభివృద్ధిలో భాగస్వాములవ్వాలి

కోరుట్ల, జూలై 20: తల్లిదండ్రులు తమ పిల్లల ఎదుగుదల, విద్యాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ కోరారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు.

ప్రతిభావంతులకు సత్కారం

సారంగాపూర్, జూలై 20: బీర్‌పూర్ మండలం తుంగూర్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు కల్వల విష్ణుప్రియ, మ్యాడ వైష్ణవి పదో తరగతి ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. కాగా, విద్యార్థులను పాఠశాలలో యువసేన సభ్యులు శాలువాలతో సన్మానించి, నగదు ప్రోత్సాహకం అందజేశారు.